

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 246 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 14-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు





## - ఐఆర్ఎఫ్‌సీ ఖాతాలో జమయిన మొత్తాన్ని ఇవ్వకుండా నిలిపేశారు -
## మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీత

**హైదరాబాద్, జూన్ 15 (వన్‌నేషన్):** హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ స్వాధీనం కోసం రాష్ట్రానికి రావాల్సిన రుణాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆపేశారని, జపాన్ నుంచి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) ఖాతాలో జమయిన రూ.13,600 కోట్లను తెలంగాణ ప్రభుత్వానికి ఇవ్వకుండా నిలిపివేయించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో విస్తరణను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని, కేటీఆర్‌తో కలిసి కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దడంతోపాటు పెట్టుబడులను ఆకర్షించడానికి మెట్రో రైలు విస్తరణ ఎంతో అవసరం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెట్రో విస్తరణకు నిర్ణయం తీసుకున్నాం. రెండో దశ విస్తరణకు ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశాం. రెండో దశ విస్తరణ చేపట్టడానికి ఫేజ్-1 చేపట్టిన ఎల్ అండ్ టీనే ఒప్పించి ఒప్పందం చేసుకోవాలని కేంద్రం సూచించింది. ఇందుకు ఎల్అండ్‌టీ అంగీకరించలేదు. ఏటా రూ.350-400 కోట్ల నష్టాలొస్తున్నాయని, రెండో దశ విస్తరణ చేపట్టలేమని తేల్చిచెప్పింది. దాంతో.. మొదటి దశ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రెండో దశ విస్తరణ చేపట్టాలని మళ్లీ కేంద్రం సూచించింది.




**సింగపూర్/అమరావతి, జూన్ 15 (వన్‌నేషన్):** సింగపూర్ పర్యటనలో భాగంగా వివిధ ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిరోజు పర్యటనలో భాగంగా వైసీహెచ్(జిఎ) లాజిస్టిక్స్ గ్రూప్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సునీల్ నంబియార్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. సప్లై చైన్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై జిఎ గ్రూప్‌తో చర్చలు జరిపారు. ఆటోమేటెడ్, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భారీ సప్లై చైన్ సిటీని ఏపీలో నిర్మించే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఏపీకి 1,000 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం ఉందని.. లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు ఉన్నాయని తెలిపారు. హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టివిటీ ఉందని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. హార్టికల్చర్‌పై లక్ష కోట్లు ఇన్వెస్ట్ చేయబోతున్నామని.. ఆక్వాకల్చర్‌లో నంబర్‌వన్‌గా ఉన్నామని వివరించారు. ఆహార ఉత్పత్తులకు వాల్యూఎడిషన్ ద్వారా ఎగుమతులకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

# అటు జర్నలిస్టుల కోసం... ఇటు లయనిజం సేవల వరకు...

### విజయాల సారథి లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్




**తూప్రాన్, జూన్ 15 (వన్‌నేషన్):** మెదక్ జిల్లా తూప్రాన్ నేలపై ప్రారంభమైన ఒక సాధారణ యువకుడి ప్రయాణం నేడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన జర్నలిస్టు నాయకుడిగా, ప్రముఖ దినపత్రిక ప్రధాన సంపాదకుడిగా, ప్రజాసేవకుడిగా, లయన్స్ ఉద్యమ సారథిగా ఎదిగిన విశిష్ట గాథగా నిలిచింది. ఆ వ్యక్తే లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్.

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్న జానకిరామ్ సిఆర్, విద్యార్థి సంఘాల నాయకునిగా ప్రజా సమస్యలపై స్పందిస్తూ తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం జర్నలిజం రంగంలో అడుగుపెట్టి తన ప్రతిభ, కృషి, నిబద్ధతతో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. సమాజానికి అద్దం పట్టే జర్నలిజాన్ని ప్రజాసేవకు సాధనంగా భావించి ముందుకు సాగిన ఆయన, నేడు "మన కర్తవ్యం" తెలుగు దినపత్రిక ప్రధాన సంపాదకులుగా కోట్లాది ప్రజల 6లో

## డిప్యూటీ సి.యం మల్లు బట్టి విక్రమార్కకి
## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన
# కర్క నాగరాజు



**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 15 (వన్‌నేషన్):** జన హృదయ నేత, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం AIAYS గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్కనాగరాజు వారి నివాసమైన ప్రజాభవన్ కు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహా నాడు అధ్యక్షులు జి.చెన్నయ్య, రమేష్ పాటిల్, కర్కమహేష్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు
# కుట్టుశిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయి

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**లింగోజిగూడా, జూన్ 15 (వన్‌నేషన్):** లింగోజిగూడా డివిజన్ పరిధిలోని మైత్రి నగర్‌లో గతంలో కుట్టుశిక్షణ పొందిన మహిళల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎల్.బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా మహిళలకు ఉచితంగా కుట్టుశిక్షణ అందించేందుకు ముందుకు వచ్చిన బండి ప్రభావతి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఒక గొప్ప అవకాశమని, దీని ద్వారా ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందడంతో పాటు ఎక్కడైనా ఉపాధి అవకాశాలను సృష్టించుకోగలదని పేర్కొన్నారు.

శిక్షణ పూర్తయిన అనంతరం అందించే సర్టిఫికెట్ ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కుట్టుశిక్షణ ద్వారా మహిళలు తమ కుటుంబ అవసరాలకు తోడ్పడడమే కాకుండా ఆర్థిక స్వావలంబన సాధించి మహిళా సాధికారత దిశగా ముందుకు సాగగలరని అన్నారు. ఒక మహిళ స్వంతంగా సంపాదించగలిగితే కుటుంబంలో, సమాజంలో ఆమె గౌరవం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. మహిళలకు ఉపాధి కల్పించే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. అనంతరం కుట్టుశిక్షణ పూర్తి చేసిన మహిళలు స్వయంగా కుట్టిన దుస్తులను ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు ఒక పీకో మిషన్ అందజేయడం జరిగింది. ఈ పీకో మిషన్ ద్వారా మహిళలు అదనపు ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా లింగోజిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తిలక్ రావు తన వంతు సహాయంగా మరో పీకో మిషన్ అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోట రాజశేఖర రెడ్డి, శ్రీధర్, ట్రైనర్ కళావతి తదితరులు పాల్గొన్నారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక




## విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో
కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై
అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని
అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల
వ్యాప్తంగా జిల్లాలు, మండలాల
వారీగా పనిచేసే విలేకరులు
కావలెను.







9948222240

# కొటక్ మ్యూచువల్ ఫండ్ తొలి SIF

**- హైబ్రిడ్ లాంగ్-షార్ట్ స్ట్రాటజీ ఫండ్‌ను ప్రారంభించింది- ఎన్ఎఫ్ఓ జూన్ 15, 2026న ప్రారంభమై జూన్ 29, 2026న ముగుస్తుంది**

**ముంబై, జూన్ 15:** కొటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (కొటక్ మ్యూచువల్ ఫండ్ / ఖహీూవీజ) సెబీ ఇటీవల ప్రవేశపెట్టిన స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (ఎస్ఐఎఫ్) విభాగంలో తన తొలి ఫండ్ "కొటక్ ఇన్ఫినిటీ హైబ్రిడ్ లాంగ్–షార్ట్ ఫండ్" ను ప్రారంభించినట్లు ప్రకటించింది.

ఎస్ఐఎఫ్ లు సంప్రదాయ మ్యూచువల్ ఫండ్లు మరియు పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్), ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఏఐఎఫ్) వంటి అధునాతన పెట్టుబడి అవకాశాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే లక్ష్యంతో రూపొందించబడ్డ కొత్త పెట్టుబడి వర్గం. ఈ ఫండ్లు నియంత్రణ నిబంధనలకు లోబడి పోర్ట్‌ఫోలియో నిర్మాణంలో మరింత సౌలభ్యాన్ని అందించవచ్చు. పెట్టుబడులకు సంబంధించిన లక్షణాలు, రిస్క్‌లపై అవగాహన ఉన్న పెట్టుబడిదారులకు ఇవి అనుకూలంగా ఉంటాయి.

ఈ ఫండ్ వ్యూహం వివిధ మార్కెట్ పరిస్థితుల్లో నెట్ ఈక్విటీ ఎక్స్‌పోజర్‌ను డైనమిక్‌గా నిర్వహిస్తూ, ముఖ్యంగా డౌన్‌సైడ్ రిస్క్‌లను తగ్గించే దిశగా రూపొందించబడింది. ఇందులో లాంగ్–ఓన్లీ పెట్టుబడులు, అనుమతించబడిన షార్ట్ పొజిషన్లు మరియు ఆర్బిట్రేజ్ అవకాశాల మేళవింపు ఉంటుంది. అయితే, ప్రకటించిన పెట్టుబడి లక్ష్యాలు తప్పనిసరిగా సాధించబడతాయని లేదా ఈ వ్యూహం అన్ని మార్కెట్ పరిస్థితుల్లో స్థిరమైన ఫలితాలను అందిస్తుందని ఎలాంటి హామీ లేదు. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) జూన్ 15, 2026న ప్రారంభమై జూన్ 29, 2026న ముగుస్తుంది. కొటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ నిలేష్ షా మాట్లాడుతూ, "దీర్ఘకాలిక లాంగ్–ఓన్లీ పెట్టుబడి విధానాల ద్వారా మ్యూచువల్ ఫండ్లు పెట్టుబడిదారులకు విశేష సంపద సృష్టించాయి. SIFలు ఆ ప్రయాణంలో తదుపరి దశగా నిలుస్తాయి. లాంగ్–షార్ట్ వ్యూహాల ద్వారా మార్కెట్ చక్రాలను మరింత సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాన్ని ఇవి కల్పిస్తాయి. హైబ్రిడ్ వ్యూహాల నిర్వహణలో మాకు ఉన్న అనుభవంతో, ఇన్ఫినిటీ హైబ్రిడ్ లాంగ్–షార్ట్ ఫండ్ పెట్టుబడిదారులకు క్రమశిక్షణతో కూడిన పోర్ట్‌ఫోలియో నిర్మాణం మరియు రిస్క్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించిన మరో పెట్టుబడి మార్గాన్ని అందిస్తుంది. అయితే, పెట్టుబడి లక్ష్యాలు సాధ్యమవుతాయని లేదా అనుకూల ఫలితాలు లభిస్తాయని ఎలాంటి హామీ లేదు" అని అన్నారు. కొటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ SIF ఫండ్ మేనేజర్ కల్పేష్ జైన్ మాట్లాడుతూ, "ఎస్ఐఎఫ్ లు పోర్ట్‌ఫోలియో నిర్మాణంలో మరింత సౌలభ్యాన్ని కల్పిస్తూనే రిస్క్ మేనేజ్‌మెంట్‌పై బలమైన దృష్టిని కొనసాగిస్తాయి. ఇన్ఫినిటీ హైబ్రిడ్ లాంగ్–షార్ట్ ఫండ్ ఈక్విటీలు, ఆర్బిట్రేజ్ అవకాశాలు మరియు ఎంపిక చేసిన డెరివేటివ్ వ్యూహాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా నెట్ ఈక్విటీ ఎక్స్‌పోజర్‌ను డైనమిక్‌గా నిర్వహిస్తుంది. మార్కెట్ పెరుగుదలలో భాగస్వామ్యం కావడమే కాకుండా, మార్కెట్‌లో అధిక ఒడిదుడుకులు ఉన్న సమయంలో నష్టాలను తగ్గించే ప్రయత్నం చేస్తుంది" అని తెలిపారు. పెట్టుబడిదారుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా వినూత్న పెట్టుబడి పరిష్కారాలను అందించాలన్న కొటక్ మ్యూచువల్ ఫండ్ కట్టుబాటుకు ఈ ఫండ్ ప్రారంభం నిదర్శనం. మ్యూచువల్ ఫండ్ వ్యవస్థలోనే విభిన్న పెట్టుబడి విధానాన్ని అందించడమే కాకుండా, రిస్క్ మేనేజ్‌మెంట్ మరియు క్రమశిక్షణతో కూడిన పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి సారించేలా ఈ వ్యూహం రూపొందించబడింది.

**డిస్క్లైమర్:**

స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (SIFs)లో పెట్టుబడులు పెట్టడం వల్ల మూలధన నష్టం, లిక్విడిటీ రిస్క్ మరియు మార్కెట్ ఒడిదుడుకులు వంటి అధిక రిస్క్‌లు ఉండవచ్చు. పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పెట్టుబడి వ్యూహ పత్రాలను జాగ్రత్తగా చదవండి. ఈ ఫండ్ ఎలాంటి రాబడులను హామీ ఇవ్వదు. పెట్టుబడి పెట్టే ముందు మీ ఆర్థిక సలహాదారుని సంప్రదించడం మంచిది. మరిన్ని వివరాల కోసం ఇన్ఫినిటీ హైబ్రిడ్ లాంగ్–షార్ట్ ఫండ్‌కు సంబంధించిన సమాచారాన్ని పరిశీలించండి. ఏ పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# సబిత ఇంద్ర రెడ్డికి ఆత్మీయ అభినందన సభ

**బాలాపూర్, జూన్ 15 (వన్‌నేషన్):** జిహెచ్ఎంసి 60వ డివిజన్ మీర్ పేట్ పరిధిలోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో సాయి సామ్రాట్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన సభలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని సాయి సామ్రాట్ నగర్ కాలనీవాసులు అలాగే స్థానిక మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ సాయి సామ్రాట్ నగర్ కాలనీలో కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న దీర్ఘకాలిక భూగర్భ డ్రైనేజీ ఔట్లెట్ సమస్యను 25 లక్షల నిధులతో శాశ్వతంగా పరిష్కరించిన సబితా ఇంద్రారెడ్డికి రుణపడి ఉంటామని, తన నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉంటే అక్కడ సబితమ్మ ఉండి పరిష్కరిస్తుందని ప్రసంగించారు. సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ నేను నా భాధ్యతగా చేసిన కొంత అభివృద్ధికే నన్ను ఇంత పెద్ద ఎత్తున సన్మానించిన కాలనీవాసులకు మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కు మాజీ యంపిటిసి ఎనుగుల అనిత యాదవ్ కు






కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, రాష్ట్ర బంజారా నాయకులు దీప్లాల్ చౌహాన్, మాజీ కార్పొరేటర్ సిద్ధాల లావణ్య బీరప్ప, ధనలక్ష్మి రాజ్ కుమార్, సిద్ధల లార్డ్స్ బీరప్ప, మాదరి రమేశ్, లక్ష్మణ్ ముదిరాజ్, మీర్ పేట్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, సుర్విలత శేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్ చారి, గ్రంధాలయ మాజీ డైరెక్టర్ పంతంగి మాధవి, మాజీ ఎంపీటీసీ లలిత జగన్, కంటెస్టెంట్ కార్పొరేటర్ అబ్బనమోని గోపి యాదవ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాలరాజ్, శ్రీనివాస్ గుప్తా, రవిందర్ రెడ్డి, నాయకులు సిద్దాల భరత్, బొమ్మని సుదర్శన్, అవినాష్ కర్రే వెంకటేష్, పుప్పాల రామకృష్ణ, రామన్ యాదవ్, పుప్పాల చరణ్ ఉద్యమకారులు హనుమంతరావు, మహిళా నాయకురాళ్ళు బిందు, నిర్మల, గీత, సరిత, పద్మ సాయి సామ్రాట్ నగర్ కాలనీ అధ్యక్షులు దారాల మధు మరియు కాలనీ వాసులు వివిధ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేబీఆర్ పార్క్ కు ధీటుగా బి.ఎన్.రెడ్డి నగర్ లో 116 ఎకరాల్లో ఆహ్లాదకరమైన పార్కు అభివృద్ధి : మధుయాష్కి గౌడ్

**- ఈనెల 18న సీఎం రేవంత్ రెడ్డి గారి వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపు - సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్ తో కలిసి ఏర్పాట్ల పరిశీలన**



**హైదరాబాద్, జూన్ 15 (వన్‌నేషన్):** బి.ఎన్.రెడ్డి నగర్ ప్రాంత వాసులకు కేబీఆర్ పార్కు లాగా ఆహ్లాదకరమైన వాతావరణం లో అద్భుతమైన పార్కు ఏర్పాటు కాబోతుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఈనెల 18న బి.యన్ రెడ్డి నగర్ ను ఆనుకొని ఉన్న ఫారెస్టులో వన మహోత్సవ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్న నేపథ్యంలో.. ఏర్పాట్లను అధికారులతో కలిసి మధుయాష్కి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ ప్రియాంక వర్గీస్, డీఎఫ్ఓ రోహిత్ రెడ్డి, ఏసీపీ కాశీ రెడ్డి తో కలిసి సీఎం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గారు మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు 116 ఎకరాల్లో పార్కును అందులో అందుబాటులోకి రావడం అదృష్టమన్నారు. 30 ఏళ్లుగా ఉన్న స్థల వివాదాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పరిష్కరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుందని పేర్కొన్నారు. పార్కుగా అభివృద్ధి చేయడమే కాకుండా రూ. 20 కోట్ల తో బి.ఎన్.రెడ్డి నగర్ పరిసర ప్రాంత ప్రజలకు వరద, డ్రైనేజీ నీటి సమస్య పరిష్కారానికి బాక్స్ డ్రైన్, డ్రైనేజీ లైన్ల నిర్మాణాలు కూడా చేపడుతున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని పట్టించుకోలేదని, హైదరాబాద్ నిధులన్నీ కాలేశ్వరాన్ని తరలించిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇక్కడి నిధులను నగర ప్రజలకే ఖర్చు పెడుతూ అభివృద్ధిని, మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈనెల 18న సాయంత్రం 4 గంటలకు జరిగే సీఎం రేవంత్ రెడ్డి వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరిసర ప్రాంతాల కాలనీ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ శ్రీనివాస్, ఎఫ్ డీ ఓ బాబ్జీరావ్, వెంకటయ్య, ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మకుటం సదాశివుడు, మహిళా అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , నేలపాటి రామారావు, నాయకులు పర్వతి గణేష్ రెడ్డి, రఘుమారెడ్డి, భీమిలి రామకృష్ణారెడ్డి, కళ్లెం సుజాతా రెడ్డి, రజిని రావు, రాజేశ్వరి, వసంత, భాను, మెరుగు రమేష్ రెడ్డి, వినయ్ పటేల్, చంద్రకాంత్ గౌడ్, దాము మహేందర్ యాదవ్, శ్రీనాథ్, బద్రీనాథ్ , ఆల వెంకటరెడ్డి, షేక్ షాకీర్,ప్రవీణ్ రెడ్డి, సూర్యనారాయణ, చిరంజీవి గౌడ్, రాజశేఖర్ రెడ్డి గారు, రేణు గౌడ్, అంతటి శ్రీనివాస్ గౌడ్, మనీష్ గౌడ్, సుధాకర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, భవాని, లక్ష్మణ్ గౌడ్, వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వేదం ఆర్ట్ ఆధ్వర్యంలో జరిగిన సంగీతం కచేరీకి నృత్యానికి అద్భుత స్పందన

**సునీత ఉపద్రష్ట -- శోభన కార్యక్రమాలు హౌస్‌ఫుల్**





**హైదరాబాద్, జూన్ 15 (వన్‌నేషన్):** నగరం లో గత రెండు రోజులు గా వేదం ఆర్ట్ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో జరిగిన సంగీత కచేరీ కి మరియు నృత్య ప్రదర్శన కి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమెరికాలో విజయవంతమైన ప్రదర్శనల అనంతరం భారతదేశంలో తమ ప్రయాణాన్ని ప్రారంభించిన వేదం ఆర్ట్ రెండు రోజుల పాటు సంగీతం, సంస్కృతి, నృత్యాన్ని కలగలిపిన అద్భుత కార్యక్రమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రముఖ గాయని సునీత ఉపద్రష్ట టైంలెస్ సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేశారు. భానుమతి కాలం నుంచి నేటి తరానికి చెందిన పాటల వరకు తెలుగు సినీ సంగీత ప్రయాణాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన ఈ సంగీత విహారం ప్రేక్షకులను భావోద్వేగాలకు గురి చేసింది. ప్రత్యేక ఆకర్షణగా మాయాబజార్ చిత్రంలోని చిరస్మరణీయ గీతాలను పునఃసృష్టించగా, పాడుతా తీయగా చిన్నారులు వేదికపై రేలంగి -- సావిత్రి పాత్రలను ఆవిష్కరించడం ప్రేక్షకుల నుంచి ఘన స్పందన అందుకుంది. అలాగే గానగంధర్వుడు ఎస్.పీ. బాలసుబ్రహ్మణ్యం గారికి నివాళిగా ప్రత్యేక విభాగం నిర్వహించగా, ప్రేక్షకులు భావోద్వేగంతో స్పందించారు. చివర్లో పవన్ కళ్యాణ్ పాటల మెడ్లీ కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ, సాహితి చాగంటి, ధనుంజయ్ తదితర గాయకులు కూడా సునీతతో కలిసి పాల్గొన్నారు.

పద్మభూషణ్ శోభన & ఎన్‌సెంబుల్ ప్రదర్శించిన "భావ్" ప్రేక్షకులను విశేషంగా అలరించింది. భారతీయ శాస్త్రీయ నృత్యం, సంగీతం, భావ వ్యక్తీకరణ, విజువల్ ప్రెజెంటేషన్‌ల సమ్మేళనంగా రూపొందిన ఈ కార్యక్రమం ప్రేక్షకులను మరో లోకానికి తీసుకెళ్లింది. హైదరాబాద్‌లో ఒక భరతనాట్యం ప్రదర్శన హౌస్‌ఫుల్ కావడం విశేషమని, ఇది నగరంలో కళల పట్ల ప్రేక్షకుల ఆసక్తిని ప్రతిబింబిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

వేదం తరఫున నిఖిల్ పోలెపల్లి మాట్లాడుతూ "హైదరాబాద్ ప్రేక్షకుల నుంచి వచ్చిన ప్రేమ, ఆదరణ మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చాయి. వరుసగా రెండు రోజుల పాటు రెండు గొప్ప కళాకారుల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం మా కోసం గర్వకారణం. ఇది కేవలం ప్రారంభం మాత్రమే. రాబోయే నెలలు, సంవత్సరాల్లో హైదరాబాద్‌కు అత్యుత్తమ సంగీత, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను తీసుకురావడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల విజయంతో వేదం ఆర్ట్ భారతదేశంలో ప్రీమియం లైవ్ ఎంటర్టైన్‌మెంట్ మరియు సాంస్కృతిక వేదికగా తన ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంది.

వన్ నేషన్
తెలుగు దినపత్రిక
మంగళవారం || 16 || జూన్ || 2026

# విద్యార్థులకు 'వెల్కమ్ బ్యాక్ టు స్కూల్'

## విద్యానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ భద్రతా అవగాహన కార్యక్రమం






**హైదరాబాద్, జూన్ 15 (వన్‌నేషన్):** హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వి.సి. సజ్జనార్, ఐపీఎస్ గారు, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ శ్రీ జోయెల్ డేవిస్, ఐపీఎస్ గారు మరియు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఈ రోజు (15-06-2026) బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (TTI) ఆధ్వర్యంలో విద్యానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు & బాలికలు) విద్యార్థుల కోసం 'వెల్కమ్ బ్యాక్ టు స్కూల్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా విద్యార్థులకు స్వాగతం పలుకుతూ రోడ్డు భద్రత సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించడంతో పాటు చాక్లెట్లు మరియు పుష్పాలను అందజేశారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాలు, రహదారి చిహ్నాలు, పాదచారుల భద్రత, జీబ్రా క్రాసింగ్‌ల వినియోగం, ఫుట్‌పాత్‌ల ప్రాముఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడశీ మరియు వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీ నాగుల అశోక్ గారు విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషించి, ప్రజెంటేషన్లు మరియు ప్రదర్శనల ద్వారా రహదారి భద్రతా చర్యలను వివరించారు. రోడ్లు దాటేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, మొబైల్ ఫోన్ వినియోగం వంటి పరధ్యానాలకు గురికాకుండా ఉండాలని, పాదచారుల కోసం కేటాయించిన జీబ్రా క్రాసింగ్‌లను మాత్రమే ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు.

అదేవిధంగా, తమ కుటుంబ సభ్యులు మరియు సంరక్షకులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రోత్సహించాలని, రహదారి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలియజేశారు. రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి ఉమ్మడి బాధ్యత అని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పేర్కొంటూ, విద్యార్థులు తమ కుటుంబాలు మరియు సమాజంలో రోడ్డు భద్రతా రాయబారులుగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాణి గారు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అలాగే బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది శ్రీ సాయికుమార్ మరియు శ్రీ కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది నుంచి విశేష స్పందన లభించింది. విద్యార్థులకు 'వెల్కమ్ బ్యాక్ టు స్కూల్' -- విద్యానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ భద్రతా అవగాహన కార్యక్రమం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వి.సి. సజ్జనార్, ఐపీఎస్ గారు, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ శ్రీ జోయెల్ డేవిస్, ఐపీఎస్ గారు మరియు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఈ రోజు (15-06-2026) బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (TTI) ఆధ్వర్యంలో విద్యానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు ఒ బాలికలు) విద్యార్థుల కోసం 'వెల్కమ్ బ్యాక్ టు స్కూల్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వాగతం పలుకుతూ రోడ్డు భద్రత సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించడంతో పాటు చాక్లెట్లు మరియు పుష్పాలను అందజేశారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాలు, రహదారి చిహ్నాలు, పాదచారుల భద్రత, జీబ్రా క్రాసింగ్‌ల వినియోగం, ఫుట్‌పాత్‌ల ప్రాముఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడశీ మరియు వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీ నాగుల అశోక్ గారు విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషించి, ప్రజెంటేషన్లు మరియు ప్రదర్శనల ద్వారా రహదారి భద్రతా చర్యలను వివరించారు. రోడ్లు దాటేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, మొబైల్ ఫోన్ వినియోగం వంటి పరధ్యానాలకు గురికాకుండా ఉండాలని, పాదచారుల కోసం కేటాయించిన జీబ్రా క్రాసింగ్‌లను మాత్రమే ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా, తమ కుటుంబ సభ్యులు మరియు సంరక్షకులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రోత్సహించాలని, రహదారి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలియజేశారు. రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి ఉమ్మడి బాధ్యత అని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పేర్కొంటూ, విద్యార్థులు తమ కుటుంబాలు మరియు సమాజంలో రోడ్డు భద్రతా రాయబారులుగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాణి గారు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అలాగే బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది శ్రీ సాయికుమార్ మరియు శ్రీ కృష్ణ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 19న మెగా ఇంటీరియర్ డిజైన్ షో ప్రారంభం

**- 'ఐఐఐడీ షోకేస్ ఇన్‌సైడర్ ఎక్స్ 2026' - జూన్ 19 నుంచి 21వ తేదీ వరకు.. - ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, జూన్ 15 (వన్‌నేషన్):** ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్ రంగాలలో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ద్వైవార్షిక ప్రదర్శన 'ఐఐఐడీ షోకేస్ ఇన్‌సైడర్ ఎక్స్ 2026' ను ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించనున్నట్లు ఐఐఐడీ - హెచ్‌ఆర్సీ చైర్‌పర్సన్ ఆర్కిటెక్ట్ ఎన్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ - హైదరాబాద్ రీజినల్ చాప్టర్' (ఐఐఐడీ-హెచ్‌ఆర్సీ) నిర్వహించబోయే ఈ మూడు రోజుల ప్రదర్శనను ముఖ్య అతిథి తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని చెప్పారు. ఎగ్జిబిటర్ డైరెక్టరీని ఆవిష్కరిస్తారన్నారు. ఈ వివరాలు తెలిపేందుకు బంజారా హిల్స్ లో ఉన్న బీ హబ్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మూడు రోజులు ఉదయం పది నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు సందర్శకుల కోసం ఈ ప్రదర్శన తెరిచి ఉంటుందన్నారు. ఆధునిక సమాజాన్ని, దేశ ఆర్థిక వృద్ధిని తీర్చిదిద్దడంలో 'డిజైన్' అత్యంత శక్తివంతమైన దానిలో ఒకటన్నారు. ప్రజలు ఎలా జీవిస్తున్నారు, ఎలా పని చేస్తున్నారు, ఎలా నేర్చుకుంటున్నారు, ఒకరితో ఒకరు ఎలా అనుసంధానం అవుతున్నారు అనే విషయాలపై డిజైన్ ప్రభావం చూపుతుందని వివరించారు. హైదరాబాద్ నగరం సృజనాత్మకత, వ్యవస్థాపకత, సాంకేతికత, డిజైన్‌లకు ఒక శక్తివంతమైన కేంద్రంగా ఎదిగిందన్నారు. ఈ ప్రదర్శన ఆలోచనలు, ప్రతిభ, ఆవిష్కరణలు, పరిశ్రమల కలయికగా నిలుస్తుందన్నారు. ఇది భవిష్యత్తు డిజైన్ రంగాన్ని తీర్చిదిద్దడానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ) ప్రెసిడెంట్ ఆర్కిటెక్ట్ జిగ్నేష్ మోడీ గౌరవ అతిథిగా హాజరుకానున్నారని చెప్పారు. ఈ ప్రదర్శనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, దేశ, విదేశాల నుంచి ఆర్కిటెక్టులు, ఇంటీరియర్ డిజైనర్లు, బిల్డర్లు, కన్సల్టెంట్లు, ట్రేడ్ పార్ట్‌నర్‌లు, విద్యార్థులతో సహా ఆరు వేల మందికి పైగా వ్యాపార సందర్శకులు విచ్చేయనున్నట్లు తెలిపారు.

ఎనభై వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జరగనున్న ఈ ప్రదర్శనలో 150 పైగా ఎగ్జిబిటర్లు, 300 పైగా ప్రముఖ బ్రాండ్‌లు పాల్గొంటున్నాయన్నారు. ఇవి నివాస, వాణిజ్య ఇంటీరియర్స్ కోసం సరికొత్త ఉత్పత్తులు, మెటీరియల్స్, టెక్నాలజీలు, సరికొత్త పరిష్కారాలను ప్రదర్శించనున్నాయన్నారు. ఆర్కిటెక్చర్, ఇంటీరియర్స్, నిర్మాణ రంగానికి సంబంధించిన భవిష్యత్తును మార్చబోతున్న సరికొత్త ట్రెండ్స్, ఆవిష్కరణలను ఈ ఈవెంట్ సమగ్రంగా పరిచయం చేయనుందన్నారు. మొదటి రోజున సాయంత్రం ఐదు గంటలకు కార్పొరేట్ మీట్ నిర్వహించబడుతుందన్నారు.

ఈ సందర్భంగా ఐఐఐడీ షోకేస్ ఇన్‌సైడర్ ఎక్స్ 2026 కన్వీనర్, ఐఐఐడీ హెచ్‌ఆర్సీ గౌరవ కార్యదర్శి ఆర్కిటెక్ట్ రాకేష్ వాసు సీఎస్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ఆసక్తిగా ఎదురుచూసే డిజైన్ ఈవెంట్‌లలో ఒకటిగా నిలిచిందన్నారు. ఈ ఎడిషన్ గతం కంటే అద్భుతంగా ఉండనుందని చెప్పారు. ఇటీవల కాలంలో ఏఐ ఈ వృత్తిని, పరిశ్రమను గణనీయంగా ప్రభావితం చేసిందన్నారు. కృత్రిమ మేధ టూల్స్ పని సామర్థ్యాన్ని పెంచాయన్నారు. నిపుణుల సృజనాత్మక ఆలోచనలను ఎంతో వేగంగా, కచ్చితత్వంతో ఉపయోగపడే, పర్యావర ణహిత పరిష్కారాలుగా మార్చడానికి సహాయపడుతున్నా యని వివరించారు. క్లయింట్ల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను త్వరగా అప్‌డేట్ చేయడానికి, రియల్ టైమ్‌లో రకరకాల డిజైన్ వేరియేషన్లను చూపించడానికి డిజైనర్లకు కృత్రిమ మేధ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. లైటింగ్, శానిటరీ సిస్టమ్స్ నుంచి గేట్ల కదలికల వరకు ఎన్నో సరికొత్త ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో సుశిక్షితులైన నిపుణులకు డిమాండ్ పెరుగుతుందన్నారు. ఆర్కిటెక్టులు, ఇంటీరియర్ డిజైనర్ల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఆర్కిటెక్చర్ కోర్సులను అందించే ప్రొఫెషనల్ కాలేజీల సంఖ్యను పెంచాలని, ఇంజనీరింగ్ విద్యా సంస్థల్లో కూడా ఆర్కిటెక్చర్ కోర్సును తప్పనిసరిగా చేర్చేలా ప్రోత్సహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. విదేశాల్లో ఉన్నట్లే మనదేశంలో కూడా పాఠశాల స్థాయి నుంచే డిజైనింగ్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుతం ఆర్కిటెక్చర్ విద్యార్థులకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలోనూ అవకాశాలు బాగా పెరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా హోమ్ ఇంటీరియర్ ఉత్పత్తుల డిజైన్ విలువను పెంచడం, సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావడం వంటి కార్పొరేట్ పాత్రలలో వీరికి మంచి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అవకాశాలు అద్భుతమైన కెరీర్, ఆకర్షణీ యమైన జీతాలను అందిస్తున్నాయని తెలిపారు. డిజైన్ వృత్తిని, డిజైన్ కమ్యూనిటీని ప్రోత్సహించడానికి ఒక అత్యాధునిక 'డిజైన్ ఎక్సలెన్స్ సెంటర్' ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డిజైనింగ్ కీలక పాత్ర పోషించే ప్రభుత్వ విభాగాలలో ఆర్కిటెక్టలను నియమించాలని సూచించారు. దీనివల్ల డిజైన్ లోపాలను నివారించవచ్చుని, ప్రమాదాల ముప్పును తగ్గించవచ్చుని, తప్పుడు డిజైన్ నిర్ణయాల వల్ల జరిగే అనవసర ఖర్చులను అరికట్టవచ్చుని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కో-కన్వీనర్ & ఐఐఐడీ హెచ్‌ఆర్సీ కోశాధికారి ఆర్కిటెక్ట్ నవీన్ చలసాని మాట్లాడుతూ 'ఇన్‌సైడర్ ఎక్స్' ప్రదర్శనలో ఆధునిక డిజైన్, పర్యావరణ హిత పద్ధతులు, హోమ్ ఆటోమేషన్ సొల్యూషన్స్‌తో సహా విస్తృత ఆవిష్కరణలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. గ్లోబల్ డిజైన్ పరిశ్రమతో పోటీ పడుతున్న తరుణంలో అంతర్జాతీయ ప్రమాణాలకు నైపుణ్యాలు సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి ఈ వేదిక ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇమ్మీడియట్ పాస్ట్ చైర్‌పర్సన్ ఆర్కిటెక్ట్ పల్లవి అంచూరి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే డిజైన్ ఈవెంట్‌లలో 'ఇన్‌సైడర్ ఎక్స్' ఒకటన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా నుంచి కూడా ఆర్కిటెక్టులు పెద్ద సంఖ్యలో హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్ అమితా రాజ్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఈవెంట్‌కు దేశవ్యాప్తంగా ఉన్న ఆర్కిటెక్టలతో కలిపి సుమారు 25,000 మంది సందర్శకులు వస్తారని తెలిపారు. ప్రత్యేకంగా రూపొందించిన 'డిజైన్ స్ట్రీట్' ద్వారా ఈ ప్రదర్శన డిజైనింగ్, హస్తకళల వైవిధ్యాన్ని చాటి చెప్తుందన్నారు. డిజైనర్లను ప్రోత్సహించే లక్ష్యంతో విద్యార్థుల కోసం వర్క్‌షాప్‌లను కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు, వ్యాపార అధినేతలు, ఆర్కిటెక్టులు, డిజైనర్లు ఒకచోట చేరి పరస్పరం చర్చించుకునే ఒక ప్రత్యేక సమావేశం ఉంటుంది. ఇక్కడ సరికొత్త వ్యాపార అవకాశాలు, భాగస్వామ్యాలు, పరిశ్రమలోని ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ గురించి చర్చలు జరుగుతాయి. ఒక రకంగా ఇది నెట్‌వర్కింగ్, వ్యాపార వృద్ధికి తోడ్పడే వేదిక. ఆ తర్వాత రాత్రి ఏడు గంటలకు 'ఐఐఐడీ ఫెలోషిప్ మీట్' ప్రారంభమవుతుంది. ఈ ఫెలోషిప్ మీట్‌లో 'యూహెచ్‌ఏ' ఫౌండింగ్ డైరెక్టర్ జోనాస్ అప్టన్-హాన్సెన్ ముఖ్య ప్రసంగం చేస్తారు. ఈ కార్యక్రమానికి ఐఐఐడీ ప్రెసిడెంట్ ఆర్కిటెక్ట్ జిగ్నేష్ మోడీ ముఖ్య అతిథిగా, ప్రెసిడెంట్-ఎలెక్ట్ ఆర్కిటెక్ట్ షామిని శంకర్ జైన్ గౌరవ అతిథిగా హాజరవుతారు. ఈ కార్యక్రమానికి అర్హత కలిగిన ఐఐఐడీ సభ్యులకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. రెండవ రోజు ముగింపులో ఐఐఐడీ సభ్యులు, వారి జీవిత భాగస్వాముల కోసం 'వాలెడిక్టరీ సెరిమనీ', 'గాలా నైట్' నిర్వహిస్తారు. 2014లో ప్రారంభమైనప్పటి నుంచి 'ఐఐఐడీ షోకేస్ ఇన్‌సైడర్ ఎక్స్' భారతదేశంలో అత్యంత ముఖ్యమైన డిజైన్ వేదికలలో ఒకటిగా రూపాంతరం చెందింది. ప్రతి ఎడిషన్ కూడా డిజైన్ రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్తదనాన్ని పరిచయం చేస్తూ వచ్చింది. ఇందులో భాగంగా 2018లో పట్టణ ప్రాంతాల పునర్నిర్మాణం, 2022లో తెలంగాణ కళలు, హస్తకళలు, పర్యావరణహిత మెటీరియల్స్ ప్రదర్శన, 2024లో 'డిజైన్ ఇంటెలిజెన్స్' అనే ఇతివృత్తంపై ఈ ప్రదర్శనలు జరిగాయి. ఇప్పుడు 2026లో అదే ప్రయాణాన్ని కొనసాగిస్తూ... ఆవిష్కరణలు, సృజనాత్మకత, సాంకేతికత, పరస్పర సహకారాన్ని ఒకే వేదికపైకి తీసుకు వస్తోంది. 1996లో స్థాపించబడిన 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ - హైదరాబాద్ రీజినల్ చాప్టర్' 450 పైగా సభ్యులతో దేశంలోనే అత్యంత గౌరవప్రదమైన డిజైన్ కమ్యూ నిటీలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ చాప్టర్ వర్క్‌షాప్‌లు, సెమినార్లు, ఫ్యాక్టరీ సందర్శనలు, సాంకేతిక సెషన్లు, హెరిటేజ్ వాక్స్, ఫెలోషిప్ మీట్‌ల ద్వారా నిరంతర అభ్యాసం, నెట్‌వర్కింగ్, వృత్తిపరమైన వృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఐఐఐడీ హెచ్‌ఆర్సీ తన 'డిజైన్ ఎక్సలెన్స్ అవార్డ్స్', వార్షిక పురస్కారాల ద్వారా సృజనాత్మకత, పర్యావరణ, విశేష విజయాలను గౌరవించడమే కాకుండా.. ఉత్సాహభరిత, సహకారంతో కూడిన భవిష్యత్తుపై దృష్టి సారించిన డిజైన్ వ్యవస్థను పెంపొందిస్తుంది. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- ప్రజావాణి దరఖాస్తులు 113- జిల్లా కలెక్టర్- తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్15 (వన్ నేషన్):** ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు ఆయా శాఖలు ఖచ్చితమైన సమాచారాన్ని సంబంధిత ఫార్మేట్ లో అందించాలని, రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో శానిటేషన్, త్రాగునీరు సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించడానికి జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి వెంటనే చర్యలు చేపట్టాలని, వర్షాకాలం మొదలైనందువలన ప్రకృతి వైపరీత్యాల వలన ఏవైనా అత్యవసర పరిస్థితులు వస్తే డిజాస్టర్ మేనేజ్మెంట్ టీమ్స్ అందుబాటులో ఉంటాయి కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెడ్ క్రాస్ సంస్థలు మానవతా దృక్పథంతో సేవలు అందిస్తున్న అందువలన వారి యొక్క సేవలు మోటివేషన్ చేయటానికి అధికారులు, సంబంధిత శాఖలు కృషి చేయాలని వారి యొక్క సేవలు వినియోగించుకోవాలని అన్నారు,సార్ లో భాగంగా వారికి ఖచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలని అధికారులు అందుబాటులో ఉండాలని, వివిధ శాఖలలో సమీక్ష సమావేశాలు పెండింగ్ లో ఉంటే వెంటనే నిర్వహించుకోవాలని, ఈ యాసంగి సీజన్ లో జిల్లాలో 3 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగినదని ధాన్యం కొనుగోలులో సహకరించిన అదనపు కలెక్టర్, సివిల్ సప్లై, డిఆర్డిఏ, మెప్మా, అగ్రికల్చర్ , మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల తాసిల్దార్ లు అందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ధాన్యం కొనుగోలులో ఇంకా ఏమైనా పెండింగ్ ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 58 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 10, డీపీఓ 7, ఫిషరీస్ 5, డి ఆర్ డి ఏ 4, మిగిలిన 31 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 113దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పీ సీఈవో శిరీష, డిఎంహెచ్ఓ వెంకటరమణ, సిపిఓ కిషన్ నాయక్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్ , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు

# ఘనంగా మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు

**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 15 (వన్‌నేషన్):** సోమవారం కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, సామాజిక సేవకులు లిమందలపు సాయిబాబు చౌదరిలి 51వ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు, స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు.

పలువురు వక్తలు మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు మరియు ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.





ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ స్వయంగా మందలపు సాయిబాబు చౌదరి కి బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, "మందలపు సాయిబాబు చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి"లిలి అని పేర్కొన్నారు. అలాగే ఆయనకు ఆశీర్వాదాలు అందజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ సంఘాల నాయకులు మందలపు సాయిబాబు చౌదరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదినోత్సవం (17జూన్) సందర్భంగా ప్రత్యేక కథనం

## అందరివాడు వాసంశెట్టి



**అమరావతి, జూన్ 15 (వన్‌నేషన్):** కోనసీమ రాజకీయ క్షేత్రంలో ఎందరో నాయకుల ప్రస్థానం ఒక ఎత్తు.. వాసంశెట్టి సుభాష్ రాష్ట్రకార్మికశాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సాగుతున్న ప్రస్థానం మరో ఎత్తు. ఎదిగిన కొద్దీ ఒదిగుండాలి అనేది సుభాష్ లో కొట్టొచ్చినట్టు కనిపించే సుగుణం. మాటల్లో స్పష్టత, పనిలో నిబద్ధత, విలువల్లోఖచ్చితత్వం, మనుషుల పట్ల ఆత్మీయ తత్వం, ఈ సుగుణాలను గుదిగుచ్చితే వాసంశెట్టి సుభాష్. మానవతా విలువలున్న వాడు, అందరివాడు సుభాష్ .

తెలుగుదేశం లాంటి పెద్దపార్టీలో అందరినీ ఒకే త్రాటిపైకి తెచ్చి టీడీపీలో సరికొత్త వేగాన్ని నింపిన సమన్వయ యోధుడు ఆయన.క్షేత్రస్థాయి నుంచి శిఖరాగ్రం వరకు పార్టీని నడిపిస్తున్న ఆయన నాయకత్వ శైలికి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు,కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ లను సైతం మంత్రముగ్ధులను చేసింది. అనేక సందర్భాల్లో వారి నుంచి లభించిన ప్రశంసలే వాసంశెట్టి సుభాష్ కు శ్రీరామరక్షగా నిలిచాయి. విమర్శల తుఫానులను ఎదురొడ్డి నిలిచిన ధీరుడు...శ్రమనే నమ్ముకుని, అట్టడుగు స్థాయి నుండి శిఖరాగ్రానికినఎదిగిన పోరాట యోధుడు.. ! 'కృషితో నాస్తి దుర్భిక్షం' అనే మాటకునిలువెత్తు రూపం... పదవులు చూసి రాలేదు...కష్టాన్నే నమ్ముకుని పైకొచ్చారు..! విమర్శలకు బెదరని నైజం...అడ్డంకులను దాటే ధైర్యం..! ప్రజా సేవలోనే ప్రయాణం సాగిస్తున్నారు వాసంశెట్టి సుభాష్ .కేవలం అధికార పీఠానికే పరిమితం కాకుండా నిరంతరం జనం మధ్య నడుస్తూ, జనంతోనే శ్వాసిస్తూ అసాధారణ ప్రజాదరణను సొంతం చేసుకున్నారాయన. ప్రస్తుతం రాష్ట్ర కార్మికశాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ రాష్ట్ర సమగ్ర పునర్నిర్మాణంలో వాసంశెట్టి సుభాష్ భాగస్వాములవుతున్నారు. అంతేకాదు తన సామాజిక వర్గమైన శెట్టిబలిజలకు పెద్దన్నగా ఉంటూ వారితో మమేకమై వారితో నడుస్తూ తమ సోదరుల కన్నీళ్ళను తుడిచే సుభాష్ వారి ఉజ్వల భవిష్యత్తుకు ఒక నమ్మకమైన భరోసాగా, ధీశాలిగా నిలుస్తున్నారు. అప్పగించిన బాధ్యతలను నైపుణ్యంగా చేసుకుని పోవడం ఆయన నైజం.క్షేత్రస్థాయి కార్యకర్తలను సైతం గౌరవిస్తూ వారందరిని గ్రూపు రాజకీయాలకు దూరం ఉంచటంలో ఆయన దిట్ట. పరిస్థితులు ఎలాంటివైన ఎలాంటి వైన తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెప్పే స్వభావం ఆయనది.కార్యకర్తకు దగ్గరగానే కాదు అండగా నిలవడం సుభాష్ స్టయిల్ . ఒక వైపు మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూనే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో వాసంశెట్టి నేర్పరి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో సాన్నిహిత్యంగా ఉంటూ రామచంద్రపురం నియోజకవర్గానికి అధిక నిధులు మంజూరు చేయించడంలో ఆయన కృషి అమోఘం. రామచంద్రపురం ప్రాంత అభివృద్ధిలో, రాష్ట్ర ప్రగతిలో సుభాష్ కృషిప్రశంసనీయం. విమర్శలకు నెరవకుండా పొగడ్తలకు పొంగకుండా ఉండటం శైలి. కోనసీమ జిల్లాలో టిడీపీలో సమన్వయం పాటించడం ఆయన గొప్ప లక్షణం. జన నాయకుడికి కోనసీమ ప్రజలు, సుభాష్ అభిమానులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు శెట్టి బలిజ సమాజం ముక్త కంఠంతో జన్మదిన జేజేలు పలుకుతున్నది ఆయన మరిన్ని విజయశిఖరాలను అధిరోహించాలని వారంతా ఆకాంక్షిస్తున్నారు..ఈనెల 17న జన్మదినోత్సవం జరుపుకుంటున్న వాసంశెట్టి సుభాష్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విధానపరమైన నిర్ణయాలతోనే ఇంగ్లీష్ భాష సులువు

**-కర్నాటి సురేంద్రబాబు**



**హైదరాబాద్, జూన్ 15 (వన్‌నేషన్):** తన 40 సంవత్సరాల అనుభవంతో రెండు సంవత్సరాలుగా దాదాపు 250 మంది ప్రభుత్వ స్కూల్లలో చదువుతున్న విద్యార్థులను ఇంగ్లీష్ నేర్చుకోవడంలో పీహెచ్డీ విద్యార్థులతో సమానంగా తీర్చిదిద్ద గలిగానని ప్రముఖ విద్యావేత్త పినాకిని ట్రస్ట్ చైర్మన్ కర్నాటి సురేంద్రబాబు అన్నారు. దీనికి ఉదాహరణగా తన దగ్గర ఇంగ్లీష్ నేర్చుకున్న 3,4,5 తరగతుల విద్యార్థులు రెండుసార్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ ప్రొఫెసర్లు,ఎం.ఏ ఇంగ్లీష్ విద్యార్థులతో నేరుగా చర్చించి రికార్డ్ సృష్టించారన్నారు. ఈ మేరకు సోమాజిగూడ,ప్రెస్ క్లబ్ లో ఆయన ప్రొఫెసర్,కార్పొరేట్ ట్రైనర్ డా.వెంకటేశ్వర్లు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ప్రస్తుత ప్రపంచంలో గ్లోబలైజేషన్లో భాగంగా విద్యార్థులకు ఇంగ్లీష్ భాష అతి ముఖ్యమైనదిగా మారింది అని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇతర బోధనా అంశాలు ఎలా ఉన్నా విద్యార్థులు ఇంగ్లీష్కు దూరమై కార్పొరేటర్ స్కూల్ ల విద్యార్థులతో పోటీ పడలేక చతికిలబడుతున్నారన్నారు. అందుకే తాను అత్యంత సులువైన పద్ధతిలో ఇంగ్లీషును నేర్పించే విధానాలను ప్రభుత్వ దృష్టిలో ఉంచడానికి సిద్ధంగా ఉన్నానని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సరైన విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విద్యార్థులు ఇంగ్లీషులో తమ నైపుణ్యతను ప్రదర్శించారు.



Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.

# వరద ముంపు తప్పించేందుకు ముమ్మర కసరత్తు

**- క్షేత్రస్థాయిలో అధికా రుల పర్యటన**



**మల్కాజిగిరి /జూన్ 15 /వన్ నేషన్:** రానున్న వర్షాకాలంలో భారీ వర్షాల వల్ల వరద నీరు నిల్వ కాకుండా, ప్రజలు ఇబ్బందు లు పడకుండా ఉం డేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టా లని తుంగతుర్తి రవి అధికా రులను కోరారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని బోడుప్పల్ సర్కిల్, మేడి పల్లి మరియు పీర్జాదిగూడ డివిజన్లలో శనివారం మున్సి పల్, హైడ్రా (న్ణ=ూూ) అధికారుల తో కలిసి ఆయ న క్షేత్రస్థాయిలో పర్యటిం చారు. ఈ పర్యటనలో భాగం గా వరంగల్ రహదారితో పాటు మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజ న్లలో గతంలో భారీ వర్షాలకు నీరు నిలిచిన ప్రాం తాలను వారు పరిశీలిం చారు. ఈ సందర్భంగా తుంగ తుర్తి రవి మాట్లాడుతూ, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడం ద్వారా నీరు వేగంగా వెళ్లేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. వరద సమస్య కు శాశ్వత పరి ష్కారంగా ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి అందు బాటులోకి తీసుకు రావాలని, తద్వారా భవిష్యత్తులో వరద ముప్పును పూర్తిగా అరికట్టవచ్చని అధికారుల దృష్టికి తీసుకెళ్లా రు. అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితు లను సమీక్షించి, వర్షాకా లంలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందు లు కలగకుండా ముం దస్తు ప్రణాళికలతో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. నీటి ప్రవాహానికి ఆటం కంగా ఉన్న అడ్డం కులను తొలగించాలని మరియు సమస్యాత్మక ప్రాం తాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత సిబ్బం దిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏసీపీ మోహన్ కుమార్, సీఐలు శంకరయ్య, రవీందర్, హైడ్రా అధికారి మోహన్ రావు, మున్సిపల్ ఈఈ రమేష్ బాబు, డీఈ సాయినాథ్ గౌడ్, ఏఈలు, వర్క్ ఇన్స్పె క్టర్లు, డీఆర్ఎ ఫ్ సిబ్బంది, మున్సి పల్ అధికారులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయ కులు జంగా చారి, అంజి రెడ్డి, బర్రె నాగరా జు, సోమ య్య, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో 22-ఏ భూముల చిక్కులు

**రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణ కోసం కలెక్టర్‌కు బిల్డర్ల విన్నపం**



**మల్కాజిగిరి /జూన్ 15 /వన్ నేషన్:** మేడ్చల్ జిల్లాలోని ఉప్పల్, నారపల్లి మరియు ఘట్‌కేసర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ప్రైవేట్ పట్టా భూములు రిజిస్ట్రేషన్ కాక, రియల్టర్లు, బిల్డర్లు మరియు ప్లాట్ యజమానులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై తక్షణ మే స్పందించి శాశ్వత పరి ష్కారం చూపాలని కోరుతూ ఏవీ కన్‌స్ట్రక్షన్స్ ఎండీ మరి యు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్య క్షులు ఆకుల సత్యనారాయణ నేతృత్వంలోని ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ మను చౌదరి (×ూూ)ని కలిసి వినతి పత్రం అందజేసింది. ఈ సంద ర్భంగా బిల్డర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ, ఒక సర్వే నంబర్ లో కేవలం కొంత భాగం మాత్ర మే ప్రభుత్వ భూమిగా ఉన్న ప్పటికీ, ఆ సర్వే నంబర్ మొత్తాన్ని సెక్షన్ 22-A (రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా)లో చేర్చడం వల్ల సామాన్య ప్లాట్ యజమాను లు, కొనుగోలుదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వివరించారు. దశాబ్దాల క్రితమే లేఅవుట్లుగా మారి, ప్రస్తుతం నివాస గృహాలు ఉన్న ప్రాంతాలను కూడా ఈ జాబితాలో చేర్చడం వల్ల ఆస్తుల క్రయవిక్రయాలు, బదిలీలు మరియు తాకట్టు వంటి ప్రక్రియలు నిలిచిపో యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణను తాము కూడా గౌరవిస్తామని, అయితే ప్రైవేట్ పట్టా భూములను ఈ జాబితా నుంచి విముక్తి కల్పించాలని వారు కోరారు.

బిల్డర్లు, రియల్టర్లు లేవనెత్తిన ఈ సమస్యపై కలెక్టర్ మను చౌదరి సానుకూలంగా స్పందిం చారు. పీర్జాదిగూడ, మేడిప ల్లి, పోచారం, చెంగిచెర్ల మరి యు బోడుప్పల్ ప్రాంతాల్లోని క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆయన సుదీర్ఘంగా చర్చించి, క్షేత్రస్థాయిలో నిజమైన భూ యజమానులకు జరుగుతు న్న ఇబ్బందులపై ఆరా తీశా రు. ప్రభుత్వ భూములను మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచేలా మరియు సామాన్యు లకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే సబ్-రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ సమస్యను పరిష్కరిస్తా మని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ కార్పొరే టర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సామ సతీష్ రెడ్డితో పాటు పలువురు బిల్డర్లు, రియల్టర్లు పాల్గొన్నారు.

### 16వ తేదీ నుండి జూలై 1వ తేదీ వరకు

# శ్రీమత్ సుందరకాండ పారాయణ యజ్ఞమహోత్సవం



**ఎల్బీనగర్, జూన్ 15 (వన్‌నేషన్):** ఎల్బీనగర్ ఎన్టీఆర్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో శ్రీమత్ సుందరకాండ పారాయణ యజ్ఞమహోత్సవం ఈనెల 16వ తేదీ నుండి వచ్చేనెల ఒకటో తేదీ వరకు ఆలయ చైర్మన్ గునగంటి వెంకటేష్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్య వరప్రసాద్ శర్మ, శ్రీ కాలభైరవ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ నున్నారు. ఇందులో భాగంగా 16 రోజులు బ్రహ్మ ముహూర్తాన ఘనమైన పూజలు, చివరి తేదీ జూలై 1వ తేదీన శ్రీరామ పట్టాభి షేకం, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం, శ్రీమత్ హనుమత్ హోమ కార్యక్రమం, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామి మాట్లాడుతూ విశ్వశాంతి కై సుందరాకాండ పారాయణ యజ్ఞ మహోత్సవం తమ ఆలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు మీ గోత్రనామాలు నమోదు చేసుకుని స్వామి వారి దివ్య అనుగ్రహానికి పాత్రులు కాగలరని సూచించారు. అట్లాగే చివరి తేదీ జులై ఒకటో తేదీన పెద్ద ఎత్తున భక్తులు, కాలనీవాసులు, ఇతర కాలనీవాసులు పాల్గొనగలరని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కొరకు 92980 55276 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# సేవే పరమో ధర్మః - జన్మదినాన్ని సేవా.. దినోత్సవంగా మార్చిన స్నేహితులు





**హైదరాబాద్, జూన్ 15 (వన్‌నేషన్):** కేపిహెచ్‌బీ కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలోని ఖమ్మం పట్టణంలో ఆయన స్నేహితులు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయిబాబు చౌదరి సాయిబాబా భక్తుడిగా ఉండటంతో, సత్యసాయి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 500 మంది రోగులు, వారి సహాయకులు, నిరుపేద ప్రజలకు అన్నదానం చేశారు. అలాగే పాఠశాల విద్యార్థులకు కూడా భోజనాలను పంపిణీ చేసి మానవతా విలువలను చాటిచెప్పారు. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం మేయర్ నీరజ , కార్పొరేటర్ మందడపు మనోహర్ , ఇతర ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని అభినందించారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సమాజానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. స్నేహితులు ఆచూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మందలపు సాయిబాబు చౌదరి సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

**కోటేషన్:**

జన్మదినం అంటే వయస్సు పెరగడం కాదు... మన వల్ల మరొకరి జీవితంలో చిరునవ్వు పెరగడం. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప వేడుక మరొకటి లేదు. మందలపు సాయిబాబు చౌదరికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సమాజ సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్నేహితులు, అభిమానులు ఆకాంక్షించారు.

# నాయీబ్రాహ్మణులపై దాడి చేసిన వారిని అరెస్టు చెయ్యాలి

**ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు**



**కనిగిరి, జూన్ 15 (వన్‌నేషన్):** నాయీబ్రాహ్మణ వృత్తిదారుడైన చెరుకూరి బ్రహ్మయ్య పై కంట్లో కారం కొట్టి దాడి చేసిన సంఘటనని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు తీవ్రంగా ఖండించారు. కనిగిరి మండలం హనుమంతునిపాడు గ్రామంలో చెరుకూరి బ్రహ్మయ్య అనే క్షవర వృత్తి దారుడు గత నాలుగు సంవత్సరాల క్రితం మౌలాలి వద్ద రేకుల ఇల్లు కొనుగోలు చేయగా మౌలాలి అత్యాశతో అదే ఇంటిని అభిలాష అనే వ్యక్తికి మరొకసారి అమ్మడం జరిగింది అభిలాష కు సంబంధించిన మహిళలు ఆ ఇంట్లోకి చొరబడగా అది తెలిసిన బ్రహ్మయ్య ఇంటి వద్దకు వెళ్లి మా ఇంట్లో మీరు ఉంటున్నారు ఏంటి అని అడగగా కారం కంట్లో కొట్టి దాడి చేసి నాలుగు రోజులు గడిచినప్పటికీ దాడి చేసిన వారిని అరెస్టు చేయకపోవడం అత్యంత దుర్మార్గం అని నరసింహారావు అన్నారు. ఒక ఇంటిని ఇద్దరికీ అమ్మిన మౌలాలి పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని బ్రహ్మయ్య పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని నేడు ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. సంఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం నాయీ బ్రాహ్మణ సమాజం ఆందోళనలో ఉందని వెంటనే చర్యలు చేపట్టాలని తాటికొండ నరసింహారావు విజ్ఞప్తి చేశారు.

# రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం" కార్యక్రమం






**ఎమ్మిగనూరు జూన్ 15 యూసుఫ్ (వన్ నేషన్) :** రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం" కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కర్నూలు నగరంలోని బైరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం" కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, కర్నూలు పార్లమెంట్ సభ్యులు శ్రీ బస్తిపాటి నాగరాజు, జిల్లా ఎమ్మెల్యేలు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాల స్టాళ్లను సందర్శించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహిస్తున్న "వెన్నుపోటు దినం" కార్యక్రమాలపై స్పందిస్తూ, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. వృద్ధులకు నెలకు 4,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా కేవలం 250 చొప్పున పెంచుతూ ప్రజలను మోసం చేసింది ఎవరో ప్రజలకు తెలుసు అని పేర్కొన్నారు.

# చర్లపల్లి డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు మోక్షం

## పనులను వేగవంతం చేయా లని ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆదేశం...



**చర్లపల్లి, జూన్ 15 (వన్ నేషన్):** చర్లపల్లి డివిజన్‌లోని పలు కాలనీల ప్రజలు దశాబ్దా లుగా ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యకు త్వర లోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. వర్షాకాలంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందు కోసం అవసరమైన నిధుల ను మంజూరు చేయించడమే కాకుండా, పనులకు సంబం ధించిన టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేయించారు. ఈ నేపథ్యంలో పనులు వేగంగా ప్రారంభమై, ఎలాంటి అంతరాయం లేకుండా సజా వుగా సాగేలా చూడాలని కోరుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘట్‌కేసర్ పరిధి లో ని రాంపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన డీసీ వాణి (ణజ ఖుఅఱ)తో ఫోన్ ద్వారా మాట్లా డి, క్షేత్రస్థాయి పరిస్థితు లను సమీక్షించారు. పనుల అమలులో అన్ని శాఖ ల అధికారులు సమన్వయం తో పనిచేయాలని, ప్రజల కు మెరుగైన మౌలిక సదు పాయాలను అందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహిం చవద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఎమ్మె ల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, చర్లపల్లి డివిజన్ అభివృద్ధి తన ప్రథమ కర్తవ్యమని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఉద్ఘాటించారు. మౌలి క వసతుల కల్ప న లో భాగంగా చేపట్టిన ఈ డ్రైనేజీ పనులతో స్థానికు లకు మురుగు నీటి సమస్య నుంచి విముక్తి లభిస్తుం దని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు తెల్ల శ్రీధర్, బీఆర్ ఎస్ పార్టీ నాయ కులు మహేష్ గౌడ్ మరియు పెద్ద సంఖ్యలో కాలనీ వాసు లు పాల్గొన్నారు. కాలనీ అసో సియేషన్ ప్రతి నిధులు సి.హె చ్. సురేందర్ రెడ్డి, కె. కృష్ణా రెడ్డి, డి. భూమ్ రెడ్డి (అధ్యక్షులు), సి.హెచ్. వెంకట్రాం రెడ్డి (కార్యదర్శి), వి. జీవన్ రెడ్డి (కోశాధికా రి), బి. సుదర్శన్ (ఉపాధ్యక్షులు), సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి, పి. పవన్ కుమార్ రెడ్డి, కె. సాయినాథ్ రెడ్డి తది తరులతో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వితంతు పెన్షన్ నోటిఫికేషన్ ఉత్త మాటలేనా: సిపిఐ



**ఎమ్మిగనూరు జూన్ 15 డి కాసిం(వన్ నేషన్) :** వితంతువులకు అందాల్సిన నూతన పెన్షన్ల పంపిణీ ప్రక్రియ నిలిచిపోవడంపై సిపిఐ మండల సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఐ మండల కార్యదర్శి పి. రాజీవ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ సిపిఐ మండల కార్యదర్శి పి. రాజీవ్, మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కానీ హామీ మాత్రం నెరవేర్చలేదని, జూన్ 12న అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించినప్పటికీ, ఆచరణలో పంపిణీ నిలిచిపోవడం దారుణమన్నారు. పెన్షన్లపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలు, మందులకు మరియు రోజువారీ అవసరాలకు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### సిపిఐ ప్రధాన డిమాండ్లు:

పెండింగ్‌లో ఉన్న నూతన పెన్షన్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిశీలించి వెంటనే ఆమోదించాలి.

జూన్ 12న ప్రకటించిన పెన్షన్ల నిలుపుదలపై ప్రభుత్వం వెంటనే స్పష్టతనిచ్చి, అర్హులైన వారందరికీ తక్షణమే పెన్షన్లు పంపిణీ చేయాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిరుపేదల కష్టాలను తొలగించాలని, లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి మాధవ్ ఏఐవైఎఫ్ నాయకులు చిన్న, తారక్ బాబు, రాజు, నరసింహులు, రామలింగడు, నరసింహులు, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు

# అటు జర్నలిస్టుల కోసం... ఇటు లయనిజం సేవల వరకు...

(1వ పేజీ తరువాయి)

ఆశలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తున్నారు. జర్నలిస్టు హక్కుల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు విశేషమైనవి. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం, వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు ఉద్యమించడం ఆయన ప్రత్యేకత. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. అయితే జానకిరామ్ సిఆర్ ప్రస్థానం కేవలం జర్నలిజానికే పరిమితం కాలేదు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం ఆయన బలం... ప్రజాసేవ ఆయన తత్వం... నిబద్ధత ఆయన గుర్తింపు... విజయం ఆయన చిరునామా... ప్రజల మధ్యే ఉంటూ సేవలను అందిస్తూ, జర్నలిజం మరియు లయనిజం అనే రెండు రంగాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్న లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ జన్మదిన సందర్భంగా వివిధ వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, లయన్స్ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మరెన్నో విజయ శిఖరాలను అధిరోహిం చాలని, సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ జైపాల్ రాథోడ్ నాయక్, తూప్రాన్ ప్రెస్ క్లబ్ నాయకులు మల్కాపూర్ సర్పంచ్, సీనియర్ జర్నలిస్ట్ పంజాల ఆంజనేయులు గౌడ్, ఆర్. శివ శంకర్ గౌడ్, గైనిభైటి భాస్కర్ గౌడ్, పెద్దిగారి నగేష్ గుప్త, వి. శివ కృష్ణ గౌడ్, తిగుళ్ల నాగరాజు, కుమ్మరి రామస్వామి, అజీమ్ పాషా, అలాగే తూప్రాన్ లయన్స్ క్లబ్ నాయకులు లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ పచ్చిమట్ల మల్లేష్ గౌడ్, లయన్ మహమ్మద్ హమ్మద్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, లయన్ పుట్ట వెంకటేష్ డెకరేషన్, పోతరాజుపల్లి ఫిలడెల్ఫియా పెంతేకొస్త చర్చి ఫాదర్ బెన్నీ, జాన్, మొతుకు దుర్గా ప్రసాద్, మొతుక్ కు ప్రవీణ్, మెతుకు ప్రశాంత్, సాయి, కిరణ్, తోశీటా హనుమంతు గౌడ్, తాటి లచ్చల్, తాటి విశ్వం, నర్సోజీ, తాటి విఠల్, నాగరాములు, స్వర్గం మురళి, తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి సుపరిపాలనను స్వాగతిద్దాం...

## - విపక్షాల కుళ్ళు, కుతంత్ర, దుష్ప్రచారాలను,కుట్రలను భగ్నం చేద్దాం.! -

## తాలుకా జనసేన పార్టీ ప్రధాన సీనియర్ నాయకులు బిసి నాగరాజు..



**ఎమ్మిగనూరు, జూన్ 16 (వన్ నేషన్):** మన దేశ బిజెపి రథసారధి ప్రధాని నరేంద్ర మోడీ,టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,జనసేనాధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువగళం నేత నారా లోకేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సుపరిపాలన నేటితో రెండేళ్లు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా అభివృద్ధి, సంక్షేమం-రెండేళ్ల నమ్మకం వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం నిర్వహించడం చాల గర్వించదగ్గ విషయం అని తాలుకా జనసేన పార్టీ ప్రధాన సీనియర్ నాయకులు బిసి నాగరాజు అన్నారు.సోమవారం పత్రికా ముఖంగా మాట్లాడుతూ ముఖ్యంగా గత ప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామ్య వ్యవస్థలో అభివృద్ధిని,సంక్షేమాన్ని విస్మరించిందని కానీ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధితో పాటు విద్య,వైద్యం,ఉపాధి కల్పన,మౌలిక వసతులు,సదుపాయాలు మొదలైన అని సామాజిక,ఆర్థిక రంగాల్లో ముందుకు సాగుతోందని,ఇలాగే సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కావున ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు వెన్నంటి ఉండాలని,విపక్షాల ద్వంద్వ కుళ్ళు, కుతంత్ర,కుట్రలను, కూటమి ప్రభుత్వం పై జరుగుతున్న దుష్ప్రచారాలను భగ్నం చేయాలని పిలుపునిచ్చారు.

# తరచూ రక్తదానం ఇవ్వటం వలన క్యాన్సర్ ముప్పు తప్పుతుంది

## రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి




**వికారాబాద్, జూన్ 16 (వన్ నేషన్):** ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు తాండూరులోని బెల్కటూర్ యందుగల ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ యందు స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి మాట్లాడుతూ రక్తదానం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తరచూ రక్తదానం ఇవ్వటం వలన క్యాన్సర్ ముప్పు తప్పుతుంది అని సంవత్సరంలో ఒక్కసారైనా ఇస్తే గుండెపోటు ముప్పు 88% మేర తగ్గించు కోవచ్చు అని రక్తంలో ఉండే అధిక శాతం ఇనుము వల్ల రక్తనాళాలు పూడికపోయి గుండెపోటు ముప్పు ఉంటుంది అని. రక్తదానముతో ఈ ఇనుము నిల్వలు తగ్గుతాయి అని తద్వారా కాలేయము ఆరోగ్యముగా బాగుంటుంది అని ఒక్కసారి రక్తదానం చేయడం వలన 650 కిలో క్యాలరీలు తగ్గినట్లే అని ఈ ప్రక్రియ ద్వారా శరీర బరువు అదుపులోకి వస్తుంది అని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి అన్నారు. 266 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతను అభినందించారు. ఆ రక్తాన్ని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి తాండూరు లోని రక్త నిధి కేంద్రము మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వికారాబాద్ యందు గల రక్త నిధి కేంద్రము వారు పాల్గొని ఆ రక్తాన్ని సేకరించారని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి పేర్కొన్నారు.

# వెన్నెల విభావరి



పున్నమి వెన్నెల పులకింతల జాబిలి,
మనసును తాకిన మధురమైన వేళలో,
మమతలు మొలిచిన మల్లెల తోటలో,
పూలపై జారిన పరిమళాల వెల్లువగు॥
కమ్మని వెన్నెల కోరికలకు ఊపిరై,
నిశిలో నెమ్మదిగా నినదించే రాగమై,
నీరవ హృదయాలలో నిలిచిపోయె గీతమై,
కలువల కనులలో కాంతుల నిగ్గుయగు॥
చల్లని వెన్నెల చిగురాకుల నాట్యమై,
అలసిన బ్రతుకులకు ఆత్మీయ హస్తమై,
అందమైన అనుభూతి అమృతధారయై,
చిరుగాలితో కలిసి చిందులేసె గానమగు॥
తెల్లని వెన్నెల తెరచాపై పరచుకొని,
నిర్మల ప్రేమకు నిలువెత్తు రూపమై,
నింగినుంచి దిగివచ్చె నిత్యానురాగమై,
తేనెలా తీయని తలపులకు తావగు॥
కార్తీక వెన్నెల కాంతులై విరజిల్లి,
భక్తి భావనలను భువిలో పరిమళింపజేసి,
భవ్యమైన దైవత్వం హృదయాలలో నింపి,
కోటి దీపాలతో కలసి వెలుగుల జల్లగు॥
పిండి వెన్నెల పల్లెలన్ని పరవశింపజేసి,
వెండి వన్నెలతో వెలుగుల ముగ్గులేసి,
వేకువ దాకా వింత మాయలు చేసి,
పంటచేలపై పసిడి కలల కుమ్మరింపగు॥
మురిపించే వెన్నెల ముద్దులు కురిపించి,
ప్రేయసి నవ్వులా ప్రేమలను పంచి,
ప్రతి క్షణమూ పరవశ గీతమై నిలిచి,
మల్లెల సుగంధాలతో మనసులో నిండగు॥
మైమరిపించే వెన్నెల మధురిమగా మారి,
ప్రేమికుల హృద యాలలో ప్రణయ దీపమై,
ప్రపంచమంతటా
పరిమళించె ప్రకా
శమై,
మౌనాల మాటలకు
మంజీర నాదమగు॥



**- గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం.**